

### కాంగ్రెస్ మాటలు నమ్మొద్దు

తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలతో పాటు ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన ప్రజా సంక్షేమ పథకాలు అద్భుతంగా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం తాండూరులో పుట్టిపెరిగిన నేను పెళ్లి తర్వాత కర్ణాటక రాష్ట్రం మదుకల్‌కు రావడంతో ఇక్కడి ప్రజల గోసలు స్వయంగా చూస్తున్నాను. కర్ణాటక ప్రజలకు మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకొని కాంగ్రెస్ అధికారం సొంతం చేసుకుంది. ఎన్నికలు ముగిసిన వెంటనే ఇచ్చిన మాటలను మరిచి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నది. అనేక మంది పేద ప్రజలు, రైతులు ఇబ్బందులతో అల్లాడిపోతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ మోసపూరిత మాటలు నమ్మకుండా రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోండి. సంతోషంగా జీవించండి.

**- గాయత్రి, మదుకల్, కర్ణాటక రాష్ట్రం**



### విద్యుత్ కోతలతో పంటలకు నష్టం

మా కర్ణాటక రాష్ట్రంలో కరెంటు కోతలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాం. 24 గంటల్లో కేవలం 7 గంటలే విద్యుత్ ఉంటున్నది. ఒక్కోసారి మూడు రోజులైనా పంటలకు త్రీఫేజ్ కరెంటు రావడంలేదు. ఎప్పుడొస్తుందో ఎప్పుడు పోతుందో తెలుస్త లేదు. పంటలెట్ల పండించుకోవాలి? మా కష్టం ఎవరికి చెప్పుకోవాలి? పంట పెట్టుబడికి చేతిలో డబ్బులు లేకుంటే అప్పులు చేస్తున్నాం. పండిన పంట వాటికే పోతున్నది. తెలంగాణలో రైతులకు పంట పెట్టుబడి సహాయం, ప్రమాదవశాత్తు రైతు మరణిస్తే రూ.5 లక్షల బీమా, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథతో పుష్కలమైన నీళ్లు ఇవ్వడం చాలా బాగుంది. సీఎం కేసీఆర్‌లాంటి పాలన మా రాష్ట్రంలో ఉండాలని కోరుకుంటున్నాం. తెలంగాణలో జరుగుతున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌నే మళ్లీ గెలిపించుకోండి. కాంగ్రెస్, బీజేపీ మాటలు నమ్మి మోసపోకండి.

**- నాగేంద్ర, కేరెల్లి, కర్ణాటక రాష్ట్రం**

### దళిత బంధు చాలా బాగుంది



తెలంగాణలో దళిత బంధు పథకం చాలా బాగుంది. తెలంగాణలో ఉండి ఉంటే నాకు రూ.10 లక్షలు వచ్చేవి. దీంతో మంచి వ్యాపారం చేసుకునేవాడిని. ఇక్కడ నాలాంటి ఎంతో మంది ఇబ్బందులకు గురవుతున్నారు. బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి తెలంగాణలో అమలవుతున్న పథకాలు కర్ణాటక రాష్ట్రంలో ఉండి ఉంటే నేను తాండూరుకు రోజూ వచ్చి పనిచేసుకునేవాడిని కాదు. కర్ణాటకలో సరైన ఉపాధి లేక ఉదయం రైల్లో తాండూరుకు వచ్చి బట్టలు కుట్టి రాత్రి రైలుకు వెళుతున్నా. రోజుకు రూ.600 నుంచి రూ.900 సంపాదిస్తున్నా. తాండూరులో బీఆర్ఎస్ పాలన ఉండడంతో ఇక్కడి ప్రజలు సంతోషంగా కనిపిస్తున్నారు.

**- శరణప్ప, కుడుగుంట, కర్ణాటక రాష్ట్రం**

### ఇక్కడి పాలకుల నిర్లక్ష్యంతోనే..



కర్ణాటకలో పాలకుల నిర్లక్ష్యంతోనే ప్రజలు, నాలాంటి యువతరం ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజా సంక్షేమానికి సరైన పథకాలు లేకపోవడంతో స్వయంగా పనులు చేసుకొని జీవనం కొనసాగిస్తున్నాం. తెలంగాణ రాష్ట్రానికి కూతవేటు దూరంలోనే ఉన్నాం. కానీ ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం సరైన అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేయకపోవడంతో చాలా ఇబ్బందులకు గురవుతున్నాం. మాకు తెలంగాణ పాలన కావాలి. ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను మళ్లీ గెలిపించుకోండి. బంగారు భవిష్యత్తుకు బాసటగా నిలవండి.

**- శివకుమార్, మిరియాన్, కర్ణాటక రాష్ట్రం**

- కర్ణాటకలో చిమ్మచీకటి.. తెలంగాణలో వెలుగు దివిటీ
- పడావు భూములక్కడ... పైరు సంబురం ఇక్కడ
- తాండూరు నియోజకవర్గం సరిహద్దు గ్రామాల్లో కర్ణాటక ప్రజల గోస
- రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాలంటున్న కర్ణాటక వాసులు

# కాంగ్రెస్‌తో నరకం..
# బీఆర్ఎస్‌తో సంతోషం

తాండూరు, అక్టోబర్ 22 : తెలంగాణ, కర్ణాటకకు అడుగు దూరంలో ఎంతో తేడా ఉంది. ఒక్క అడుగు తాండూరు వైపు వేస్తే పచ్చని పంటలు, 24 గంటల కరెంటు, వాగుల్లో పారుతున్న నీళ్లు, రైతుల పెట్టుబడికి సహాయం, ప్రమాదవశాత్తు రైతు మరణిస్తే రూ.5 లక్షల బీమా., మిషన్ కాకతీయ, మిషన్ భగీరథతో పుష్కలమైన నీళ్లు., మహిళల కోసం కల్యాణలక్ష్మి, షాదీముబారక్, గర్భిణులు, బాలింతలకు అమ్మఒడి, కేసీఆర్ కిట్, గృహలక్ష్మి, ఆరోగ్యలక్ష్మి పథకాలు అమలవుతున్నాయి. బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి ఆసరా పింఛన్లు, గ్రామజ్యోతి, గొర్రెల పంపిణీ, చేనేత లక్ష్మి, నేతన్న బీమా, దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీబంధుతోపాటు బీఆర్ఎస్ సర్కార్ వైద్యానికి ప్రత్యేక నిధులు కేటాయించడంతో తాండూరు ప్రభుత్వ అసుపత్రిలో అన్ని సౌకర్యాలు సమకూర్చడంతో కార్పొరేట్‌కు దీటుగా ఉచితంగా మెరుగైన వైద్య చికిత్సలు అందుతున్నాయి. పేదలకు ఉన్నత విద్య అందించాలనే సంకల్పంతో ప్రత్యేక గురుకులాలు, మోడల్ స్కూళ్లతో పాటు ప్రభుత్వ బడుల బలోపేతానికి 'మన ఊరు-మన బడి' పేరుతో సకల సౌకర్యాలు, విద్యార్థులకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం సన్నబియ్యంతో కూడిన భోజనం.

అదే ఒక్క అడుగు కాంగ్రెస్ పాలిస్తున్న కర్ణాటక రాష్ట్రం వైపు వేస్తే ఎప్పుడు వస్తదో తెలువని కరెంటు. పేద రైతుల చేతిలో డబ్బు లేక సరైన పంటలు పండించని కష్టాలు. రైతు మరణిస్తే ఎలాంటి సహాయం అందని దుస్థితి. వ్యవసాయంతో పాటు పల్లెలో తాగునీటి ఇక్కట్లు. ఈడొచ్చిన కూతురుకు పెళ్లి కోసం డబ్బులు లేక తల్లడిల్లుతున్న తల్లిదండ్రులు. గర్భిణులు, బాలింతలకు సరైన సౌకర్యాలు లేక పురుట్లో ఇబ్బందులు పడుతున్న మహిళలు, పసిపిల్లలు. చదువుకున్నవారికి ఉపాధిలేక, వెనుకబడిన కులాల వారికి ప్రభుత్వం సహాయం అందించక ఇబ్బందులు పడుతున్న యువతరం.. ఇలా తెలంగాణ రాష్ట్రం తాండూరు నియోజకవర్గం సరిహద్దు ప్రాంతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటక గ్రామాల్లో ఇప్పుడు కనిపిస్తున్న సమస్యల దృశ్యాలివి. దీంతో తెలంగాణలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు తమకూ కావాలని అక్కడి పాలకులకు కాంగ్రెస్‌ను డిమాండ్ చేస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తారని కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ప్రజల జీవితాలతో కాంగ్రెస్ ఆటలాడుతున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణలో జరుగుతున్న ఎన్నికల్లో'కారు' గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌నే గెలిపించాలని పేర్కొంటున్నారు. భవిష్యత్తులో దేశవ్యాప్తంగా బీఆర్ఎస్ అధికారంలోకి రావాల్సిందేనని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



తాండూరు సరిహద్దు కర్ణాటకలో నీళ్లు పారక పడావు పడ్డ కాలువ



### మహిళలకు ఎలాంటి ఉపయోగంలేదు

కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన బాగలేదు. మహిళలకు ఎలాంటి ఉపయోగం లేదు. అదే తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ప్రత్యేక పథకాలు ఉన్నాయి. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, గర్భిణులు, బాలింతలకు అమ్మఒడి, కేసీఆర్ కిట్, గృహలక్ష్మి, ఆరోగ్యలక్ష్మి పథకాలు అమలవుతున్నాయి. పేద మహిళలకు రూ.400లకే గ్యాస్, సౌభాగ్యలక్ష్మి పేరుతో ప్రతి నెలా రూ.3000లతో పాటు ప్రత్యేక పింఛన్లు ఇస్తామని ప్రకటించడం అభినందనీయం. ముఖ్యంగా సర్కార్ దవాఖానలో పురుడు పోసుకుంటే అమ్మాయి పుడితే రూ.13 వేలు, అబ్బాయి పుడితే రూ.12 వేలు ఇవ్వడం చాలా బాగుంది. పేదలకు ఈ పథకాలు ఎంతో మేలు చేస్తాయి. మేము ఏ పాపం చేశామో.. తెలంగాణలో పుట్టలేదు అనిపిస్తున్నది. కర్ణాటకలో ఇలాంటి మంచి సౌకర్యాలు లేక పురుటిలో మహిళలు ఎన్నో బాధలు అనుభవిస్తున్నారు.


**- కమల, బట్‌గిరీ, కర్ణాటక రాష్ట్రం**



### బీఆర్ఎస్ పాలనలో పథకాలు అద్భుతం

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అద్భుతంగా ఉన్నాయి. కాంగ్రెస్ అసమర్థత వల్లే కర్ణాటకలో ప్రజలకు కష్టాలు ఏర్పడ్డాయి. కాంగ్రెస్ ప్రభుత్వం తగినంత విద్యుత్ సరఫరా చేయడంలో విఫలమైనందున, రాష్ట్రవ్యాప్తంగా రైతులు నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ సరఫరా సరిగా లేకపోవడంతో మిర్చి, పత్తి, ఎర్రజొన్న, వరి పంటలు చాలా వరకు దెబ్బతింటున్నాయి. ఎన్నికల్లో నోటికి వచ్చినట్లు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ మాట నిలబెట్టుకోలేకపోతున్నది. ప్రజలను మోసం చేసి పాలన చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నది. తాండూరు నియోజకవర్గానికి మా 'ఆడికి' గ్రామం అనుకొని ఉండడంతో తెలంగాణలో అమలవుతున్న పథకాలు మాకు తెలుసు. చాలా బాగున్నాయి. అందుకు తాండూరు ప్రాంతం ప్రజలు మళ్లీ బీఆర్ఎస్‌నే గెలిపించుకోవడం మంచిది.

**- తాయప్ప, ఆడికి, కర్ణాటక రాష్ట్రం**



బడంగ్‌పేట్ : మంత్రి సబితాఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న బీజేపీ నాయకులు (ఫైల్)

# ముమ్మరంగా చేరికల పర్వం..

**కాంగ్రెస్, బీజేపీలను వీడుతున్న ముఖ్య నాయకులు, కార్యకర్తలు**

**బీఆర్ఎస్‌లోకి ఊపందుకున్న వలసలు**

**రోజురోజుకూ పెరుగుతున్న బలగంతో పార్టీ శ్రేణుల్లో జోష్**

రంగారెడ్డి, అక్టోబర్ 22 (నమస్తే తెలంగాణ) : రంగారెడ్డి జిల్లాలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరికల జోరు ముమ్మరంగా సాగుతున్నది. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ వలసల పర్వం మరింతగా ఊపందుకుంటున్నది. ఇది బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో జోష్‌ను నింపుతున్నది. ఇటీవల కొన్ని అసెంబ్లీ స్థానాలకు బీజేపీ, కాంగ్రెస్‌లు అభ్యర్థులను ప్రకటించినప్పటికీ చేరికల ఊసే లేదు. బీఆర్ఎస్ అధినేత కొద్దిరోజుల క్రితం ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రకటించగా.. చాలామంది బీఆర్ఎస్ పట్ల ఆకర్షితులవుతున్నారు. పోటీ ఏకపక్షం అని తెలుతుండడంతో కాంగ్రెస్, బీజేపీలను వీడి కారెక్కేందుకు సిద్ధమవుతున్నారు.

### దూకుడు పెంచిన బీఆర్ఎస్ అభ్యర్థులు




అబ్దుల్లాపూర్‌మెట్ : ఎమ్మెల్యే మంచిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న మజీద్‌పూర్ గ్రామ పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు (ఫైల్)

బీఆర్ఎస్ అధినేత ముందుగానే అభ్యర్థులను ప్రకటించడంతో వారు వెంటనే కార్యరంగంలోకి దిగారు. మంత్రి సబితాఇంద్రారెడ్డితోపాటు ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, అంజయ్యయాదవ్, జైపాల్‌యాదవ్, కాలె యాదయ్య ఒక దఫా నియోజకవర్గాలను చుట్టి వచ్చారు. సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రకటించాక.. కొండంత బలంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. అన్ని వర్గాల ప్రజానీకం సైతం అభ్యర్థులకు తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నాయి. కాంగ్రెస్, బీజేపీల్లో అధిపత్య పోరుతో విసిగిపోతున్న ముఖ్య నేతలు.. కేసీఆర్ సర్కార్ విధానాలకు ఆకర్షితులై ఇటువైపు మొగ్గు చూపుతున్నారు. వీరందరినీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులు సాదరంగా ఆహ్వానిస్తున్నారు. పలు కార్పొరేషన్లు, మున్సిపాలిటీల నుంచి కౌన్సిలర్లు ఇప్పటికే బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్, బీజేపీల్లో రాష్ట్రస్థాయి పదవుల్లో కొనసాగుతున్న ముఖ్య నేతలతోపాటు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు గులాబీ గూటికి చేరుతుండడంతో జిల్లాలో బీఆర్ఎస్ బలగం రోజురోజుకూ పెరుగుతున్నది. బీఆర్ఎస్ సర్కారు అభివృద్ధి, సంక్షేమంతోపాటు పార్టీ అధినేత కేసీఆర్ విధానాల్లో స్పష్టత, ఎన్నికలకు సమాయత్తం అవుతున్న తీరు తమను బీఆర్ఎస్‌లో చేరేలా ప్రేరేపిస్తున్నాయని పార్టీలో చేరిన ముఖ్య నేతలు, కార్యకర్తలు పేర్కొంటున్నారు.



తలకొండపల్లి : ఖానాపూర్ గ్రామంలో పార్టీలో చేరుతున్న వారిని ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ (ఫైల్)

### ఖాళీ అవుతున్న కాంగ్రెస్, బీజేపీలు



రంగారెడ్డి జిల్లాలో బీజేపీకి చాలా చోట్ల క్యాడరే లేదు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు సమర్థవంతులైన అభ్యర్థులు కూడా కరువయ్యారు. ఇక కాంగ్రెస్‌లో గ్రూపు రాజకీయాలు ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ మరింతగా పెరుగుతున్నాయి. క్యాడర్ సైతం ఎవరికి వారే! అన్నట్లుగా వ్యవహరిస్తున్నది. ఈ పరిస్థితుల్లో ఆ రెండు పార్టీలు నేటికీ అభ్యర్థులను ప్రకటించే సాహసాన్ని చేయలేకపోతున్నాయి. కాంగ్రెస్ పార్టీ కల్వకుర్తి, షాద్‌నగర్, చేవెళ్ల నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించింది. బీజేపీ కల్వకుర్తి, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించింది. అభ్యర్థులను ప్రకటించిన చోట్ల కూడా ఆ రెండు పార్టీల్లో జోష్ కనబడడంలేదు. చేరికల ఊసే లేదు. ఈ రెండు పార్టీల్లో నెలకొన్న పరిస్థితులు క్యాడర్‌ను సైతం అయోమయానికి గురిచేస్తున్నాయి. దీంతో కాంగ్రెస్, బీజేపీ పార్టీల్లో ఉండి దండుగ.. అన్న భావనకు వచ్చి చాలామంది పార్టీలను వీడుతుండడంతో ఖాళీ అయ్యే పరిస్థితి రెండు పార్టీల్లోనూ కనిపిస్తున్నది. సీఎం కేసీఆర్ వ్యూహాత్మక ఎత్తుగడలతో ప్రతిపక్ష పార్టీలు విలవిల్లాడుతున్నాయి.



చేవెళ్లరూరల్ : ఎమ్మెల్యే కాలె యాదయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ మండల ఉపాధ్యక్షుడు, దేవునిఎర్రవల్లి నాయకులు (ఫైల్)



నందిగామ : నందిగామ మాజీ ఎంపీటీసీ అంజయ్యగౌడ్‌కు గులాబీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ (ఫైల్)

# అల్లరి
ALLARI



## విజయదశమి
కథ

**పూర్వం** మహిషాసురుడు అనే రాక్షసుడు బ్రహ్మదేవుడి గురించి తీవ్రమైన తపస్సు చేశాడు. ప్రత్యక్షమైన బ్రహ్మ.. ''ఏ వరం కావాలో కోరుకో!'' అన్నాడు. దానికి మహిషుడు.. ''నాకు ఏ పురుషుడి చేతిలోనూ మరణం లేకుండా వరం ఇవ్వు స్వామీ!'' అని కోరుకున్నాడు. బ్రహ్మ ''తథాస్తు!'' అనడంతో.. మహిషుడికి ఎక్కడలేని అహంకారం పెరిగిపోయింది. ఈ వరం కోరుకోవడం వెనుక మహిషాసురుడి ఉద్దేశం.. ఆడవాళ్లు తనను ఏమీ చేయలేరనే అహంకారమే! కానీ, ఆ అహమే తనను అంతం చేస్తుందని అతడు తెలుసుకోలేకపోయాడు. వరం పొందిన మహిషుడు దేవతలను, ప్రజలను హింసించేవాడు. దాంతో వారంతా త్రిమూర్తుల దగ్గరికి వెళ్లి మొరపెట్టుకున్నారు. అప్పుడు బ్రహ్మ - విష్ణు - మహేశ్వరులు.. ''మేము మహిషుణ్ని అంతం చేయలేము. అది బ్రహ్మ ఇచ్చిన వరం! కానీ, ఒక మహిళ చేతిలోనే మహిషుడు అంతమవుతాడు!'' అని చెప్పారు. దాంతో ఇంద్రాది దేవతలంతా కలిసి త్రిమూర్తుల సహాయంతో.. 18 చేతులు కలిగిన ఒక స్త్రీ శక్తి రూపాన్ని సృష్టించారు. ఆ శక్తికి విష్ణుమూర్తి సుదర్శన చక్రాన్ని, శివుడు త్రిశూలాన్ని, ఇంద్రుడు వజ్రాయుధాన్ని సమర్పించారు. అలా దేవతలంతా తమతమ ఆయుధాలను ఆ శక్తికి సమర్పించారు. అలా 18 చేతుల్లో మారణాయుధాలను ధరించిన ఆ శక్తే.. దుర్గామాతగా అవతరించింది. ఈ ఆయుధాలకు తోడు అత్యంత శక్తిగల వాహనం సింహాన్ని కూడా సమర్పించారు. అలా సకల ఆయుధాలతో మహిషాసురుడితో యుద్ధం ప్రారంభించింది దుర్గాదేవి. ఆ యుద్ధం తొమ్మిది రోజులు సాగింది. చివరికి అమ్మవారు పదో రోజున మహిషుణ్ని సంహరించింది. యుద్ధం చేసిన ఆ తొమ్మిది రోజులే దేవీ నవరాత్రులుగా మారాయి. మహిషుణ్ని సంహరించినందున, దుర్గామాత విజయానికి గుర్తుగా.. పదోరోజు విజయదశమిగా మారింది. దశమి రోజున విజయం సిద్ధించింది కాబట్టి.. ప్రజలంతా ఈ రోజును విజయదశమిగా జరుపుకొంటారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తే.. దసరా పండుగ.

### రంగులేయండి

కింద ఇచ్చిన 'రావణ దహనం' బొమ్మకు రంగులేయండి.





### తెలుసుకుందాం


1. రామాయణంలో రావణుడిపై విజయం సాధించడానికి రాముడు ఏ పూజ చేశాడు?
   - దుర్గాపూజ
2. పాండవులు అజ్ఞాతవాసానికి వెళ్లేముందు తమ ఆయుధాలను ఏ చెట్టుపై ఉంచారు?
   - శమీ వృక్షం (జమ్మి చెట్టు)
3. దసరా పండుగను మొత్తం ఎన్ని రోజులు జరుపుకొంటారు?
   - పది రోజులు



### శ్లోకం

శమీ శమయతే పాపం
శమీ శత్రు వినాశనం
అర్జునస్య ధనుర్ధారి
రామస్య ప్రియదర్శిని॥


### మంచిమాట



ధనం రూపంలో లక్ష్మీదేవి ప్రపంచాన్ని పోషిస్తున్నది. జ్ఞానం రూపంలో సరస్వతీ మాత ప్రపంచానికి మార్గనిర్దేశం చేస్తున్నది. శక్తి రూపంలో దుర్గామాత ప్రపంచాన్ని నడిపిస్తున్నది. కాబట్టి, వేర్వేరు రూపాల్లో కనిపించినా.. ఈ ముగ్గురూ ఒక్కరే. ఆమే.. అందరికీ జగన్మాత!

### లిటిల్ హ్యాండ్స్

ఏనుగుల యోగేందర్
ఖమ్మం



### చెప్పుకోండి

దసరా పండుగ రోజున ఈ పిట్టను చూడటం శుభ సూచకంగా భావిస్తారు. ఇంతకీ ఇది ఏ పిట్ట?



జవాబులు :

పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం. మా చిరునామా :
zindagi@ntnews.com